




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 111 బుధవారం 23-04-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## కాశ్మీర్‌లో మరోమారు పెట్రేగిన ఉగ్రవాదులు

### పర్యాటకులపై కాల్పులు... ముగ్గురు మృతి



**శ్రీనగర్,ఏప్రిల్22** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోమారు పెట్రేగి పోయారు. పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో ముగ్గురు మృతి చెందగా, 9మంది తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటిస్తున్న పలువురు పర్యటకులపై ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గాంలోని బైసరన్ ప్రాంతాన్ని ముష్కరులు లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉంది.ప్రత్యక్షసాక్షుల ప్రకారం.. పర్యటకులపై అత్యంత సమీపం నుంచి ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు– తెలిసింది. దీంతో అనేక మందికి గాయాలయ్యాయి. నా భర్త తలకు గాయమైంది. ఈ దాడిలో అనేక మంది గాయపడ్డారని ఓ బాధిత మహిళ ఫోన్‌లో తెలియజేసింది. సదరు మహిళ తన వివరాలు వెల్లడించనప్పటికీ.. ఆసుపత్రికి తరలించాలని వేడుకున్నారు. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమై భద్రతా బలగాలను అక్కడకు తరలించినట్లు– స్థానిక పోలీసులు పేర్కొన్నారు. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. పహల్గాం ఆసుపత్రిలో 9 మంది బాధితులు చేరారని, వారి ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు వెల్లడించారు. 38 రోజుల పాటు– కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది.

# ఆ ఉగ్రమూకను వదిలిపెట్టం

- సౌదీ నుంచి హుటాహుటిన ప్రధాని వెనక్కి - పహల్గాం దాడి క్రూరమైనది: ద్రౌపదీ ముర్ము
- భారత్‌కు మా సంపూర్ణ మద్దతు: ట్రంప్ - ఉగ్రవాదంపై సమష్టిగా పోరాడదాం: ఖర్గే
- కేంద్రం డొల్ల ప్రకటనలు కట్టిపెట్టాలి: రాహుల్ - ఉగ్రమూకలపై కఠినంగా వ్యవహరించాలి: రేవంత్





**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** పహల్గామ్‌లో ఉగ్రదాడిని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, వివిధ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు. అమాయకులైన పౌరులు, పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమని 'ఎక్స్' వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 'పహల్గాం ఉగ్రదాడి దిగ్భ్రాంతికరం. ఇదొక క్రూరమైన, అమానవీయ చర్య. అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం భయానకం. ఇది క్షమించరానిది. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాన'ని రాష్ట్రపతి పేర్కొన్నారు. అత్యంత హేయమైన ఉగ్రదాడి వెనుక ఉన్నవారిని చట్టం ముందుకు తీసుకొస్తామని, వారిని వదిలిపెట్టబోమని ప్రధాని స్పష్టం చేశారు. ఉగ్రమూకల దుష్ట ఎజెండా ఎప్పటికీ విజయవంతం కాదని, ఉగ్రవాదంపై పోరాడాలనే తమ సంకల్పం మరింతగా బలపడుతుందని పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనకు సౌదీ అరేబియా వెళ్లిన ప్రధాని.. ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో పర్యటనను కుదించుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. మంగళవారం రాత్రి సౌదీ ప్రభుత్వ అధికారిక విందులోనూ మోదీ పాల్గొనలేదు. బుధవారం ఆయన భారత్‌కు తిరిగి రావాల్సి ఉండగా.. మంగళవారం రాత్రే బయల్దేరుతున్నట్లు తెలిపారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులు కఠిన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి మానవత్వానికి మచ్చ అని, ఉగ్రవాదంపై పోరులో దేశమంతా ఏకతాటిపై నిలుస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయంటూ డొల్ల ప్రకటనలను కట్టిపెట్టి, బాధ్యత తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సూచించారు. ఇలాంటి దారుణాలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి వార్త కలచివేస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతుగా నిలుస్తామని ట్రంప్‌తో పాటు ఇజ్రాయెల్, అర్జెంటీనా దేశాలు కూడా తెలిపాయి.

**కఠినంగా వ్యవహరించాలి: రేవంత్**

పహల్గాం ఉగ్రదాడిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించారు. ఇలాంటి దొంగదెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని పేర్కొన్నారు. ఉగ్రమూకల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రదాడి పాశవిక చర్య అని, దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ కిషన్‌రెడ్డి తెలిపారు. ఉగ్రవాదులది పిరికిపంద చర్య అని, దాడికి పాల్పడినవారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. పహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చిచంపడం అమానవీయ చర్య అని మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, కె.లక్ష్మణ్, బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్‌రావు ఉగ్రదాడిని ఖండించారు.

# సివిల్స్ తుది ఫలితాలు విడుదల

### శక్తిదూబె ఫస్ట్ ర్యాంక్ సాధించిన శక్తి దూబె

### పలుర్యాంకులతో ఎన్నికైన తెలుగుతేజాలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్22:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం వెయ్యికిపైగా ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీ కోసం గత ఏఢాది ఫిబ్రవరిలో యూపిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 16వ తేదీన ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన యూపిఎస్‌సి సెప్టెంబర్ 20 నుంచి 29 తేదీ వరకూ మెయిన్స్ నిర్వహించింది. మెయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారిగా పర్సనల్ ఇంటర్వ్యూలు అయ్యాయి. తుది ఫలితాను మంగళవారం విడుదల చేసింది. 1009 మంది ఇందులో ఎంపిక కాగా.. జనరల్ కేటగిరీలో 335, ఇడబ్ల్యూఎస్ 109, ఒబిసి 318, ఎస్సి కేటగిరీలో 160, ఎస్టి కేటగిరలో 87 మంది ఎంపికయ్యారు. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు తమ సత్తా చాటారు. దేశంలో ప్రతిష్టాత్మక సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సివిల్ సర్వీసులు సాధించాలని యువత కలలుకంటుంటారు. ప్రతీయేటా వేలాది మంది సివిల్స్ కోసం పోటీపడుతుంటారు. గత సంవత్సరం సివిల్స్ పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారికి యూపీఎస్సీ గుడ్ న్యూస్ అందించింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ పరీక్షల తుది ఫలితాలను ప్రకటించింది. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ ఫారిన్ సర్వీస్ , ఇండియన్ పోలీస్ సర్వీస్, వివిధ గ్రూప్ 'ఆ', గ్రూప్ 'ఇ' సెంట్రల్ సర్వీసెస్‌లకు నియామకాలకు మొత్తం 1,009 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఫలితాల్లో శక్తి దూబే ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఇ. సాయి శివాని 11, బన్నా వెంకటేశ్ 15, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి46, శ్రవణ్ కుమార్ రెడ్డి 62 , సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతన్ రెడ్డి 110, చెన్నం రెడ్డి శివగణేష్ రెడ్డి 119వ ర్యాంకులతో సత్తాచాటారు.

## హిరోషిమాను సందర్శించిన సిఎం బృందం

### అణుదాడి మృతులకు నివాళి



**హైదరాబాద్,ఏప్రిల్22:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారంజపాన్ లో బిజీబిజీగా గడిపారు. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా జపాన్ వెళ్లిన తెలంగాణ రైజింగ్ టీమ్ హిరోషిమా నగరాన్ని సందర్శించింది. సీఎం రేవంత్రెడ్డి మంత్రి శ్రీధరబాబుతో కలిసి జాతిపిత, శాంతిదూత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హిరోరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అటామిక్ బాంబ్ డోమ్ ను వారు సందర్శించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణు బాంబు దాడిలో మరణించిన వారి స్మృతి చిహ్నం వద్ద పూలమాల వేసి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. హిరోషిమా అసెంబ్లీని కూడా సందర్శించారు. సిఎం రేవంత్ బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు. 'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. పెట్టు–బడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టు–గా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు. ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలను మంత్రి స్వాగతించారు. క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ–, ప్రిసిసన్ మ్యానుఫాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో గొప్ప అవకాశాలున్నాయని అన్నారు. తెలంగాణను సందర్శించి, రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు.

# సౌదీ పర్యటనకు భారత ప్రధాని మోడీ

### జెట్ ఫైటర్లతో ఘనంగా స్వాగతించిన సౌదీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్22:** ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్–15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి. దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది. ప్రధాని రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌ల నడుమ ఇటీ–వల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జెడ్డాలో ల్యాండ్ అయ్యారు. దీనిపై ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఈ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఈ రోజు, రేపు పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నానుని చెప్పారు. మోదీ ఆ దేశానికి వెళ్లడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇటీవల సౌదీతో మనబంధం బలోపేతం కావడంతో మోడీకి ఆదరణ పెరుగుతోంది.

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం బలోపేతం

### ఇరు దేశాలు పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణి

### రాజస్థాన్ పర్యటనలో యూఎస్ వైస్ వాన్స్ వెల్లడి

**జయపుర,ఏప్రిల్22:** భారత్‌తో వాణిజ్య ఒప్పంద చర్చలకు రోడ్‌మ్యాప్ ఖరారైందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు. మన బంధాన్ని బలోపేతం చేసుకోవడానికే మేం ఇక్కడకు వచ్చామని వాన్స్ స్పష్టం చేశారు. మీరు ఇలాగే చేయాలని అని పాఠాలు చెప్పడానికి మేం రాలేదని కూడా స్పష్టం చేశారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో అలా జరిగింది. తక్కువ వేతనాలకు కార్మికులను అందించే దేశంగా భారత్‌ను గత ప్రభుత్వాలు చూశాయి. విమర్శలు చేశాయి. మన రెండు దేశాలు శ్రామిక శక్తిని గౌరవించే భాగస్వాములని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వం ఇదే. మోదీకున్న ప్రజామోద రేటింగ్‌లు నాకు అసూయ కలిగించేలా ఉన్నాయి. ఇదే విషయాన్ని మోదీ వద్ద ప్రస్తావించాను. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌లు విధించిన తరుణంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న వాన్స్ వాణిజ్య ఒప్పందం దిశగా ప్రధాని మోదీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. వాణిజ్య చర్చలకు సంబంధించిన నిబంధనలను అమెరికా, భారత్ అధికారికంగా ఖరారు చేశాయి. ట్రంప్–మోదీ దార్శనికతను సాకారం చేసుకునే దిశగా ఇది కీలక అడుగని నేను భావిస్తున్నాను. మన దేశాల మధ్య ఒప్పందానికి ఇది రోడ్‌మ్యాప్‌గా మారనుందని వాన్స్ అన్నారు. అమెరికాతో పాటు–భారత్ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటున్నారు. అభివృద్ధి చెందేందుకు భారత్‌లో ఎన్నో అవకాశాలున్నాయి. అలాగే ఏదో సాధించాలనే తపన భారతీయుల్లో అధికం అని వాన్స్ కొనియాడారు. కాగా.. అమెరికాకు వివిధ దేశాల నుంచి వచ్చే దిగుమతులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పన్నుల మోత మోగించిన సంగతి తెలిసిందే. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని.. అయితే కనీసం 10శాతం సుంకం చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు.

### "రైతు సంక్షేమం,భూ సమస్యల పరిష్కారం"మే

# ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

- సామాన్యులకు,ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025
- శాసనసభ్యులుడాక్టర్ భూక్య మురళి నాయక్
- నూతన చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 22 :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు మంగళవారం భూపతిపేట గ్రామ రైతువేదికలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి,లి తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి వినిపించి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం - 2025 పై అవహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని దాని ప్రకారం దరఖాస్తు చేసుకున్న భూ సమస్యలు కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

గతంలో భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు. ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రతి ఒక్కరికి గ్రామ అధికారి నుండి కలెక్టర్ స్థాయి వరకు వివిధ సమయాలు కేటాయించడం జరిగిందని ఆ సమయాలలో దరఖాస్తు రైతు రైతు యొక్క క్షేత్రస్థాయి పరిశీలన చేసి తగు న్యాయం చేయడానికి ఈ చట్టం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం, సేవలు, అందించడం జరుగుతుందని, హక్కుల రిజిస్టర్ నిర్వహణ ప్రకారం, రైతు యొక్క ఆధార్ లింకు ద్వారా భూధార్ నెంబర్ కేటాయించడం జరుగుతుందని, రైతు యొక్క భూమి సర్వే చేసి మ్యాపులు ఫిక్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. అందుకోసం ప్రభుత్వం గ్రామ పాలన అధికారి, సర్వేయర్లను నియమించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి భూ సమస్యలు రాకుండా ఉంటాయని ఆయన తెలిపారు.శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్లి, మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ ద్వారా తాను కూడా స్వయంగా నష్టపోయానని, మన ప్రభుత్వం సామాన్య రైతులకు, ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఉండేందుకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ భూభారతి నూతన రెవెన్యూ చట్టం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు తద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. గూడూరు మండల పరిధిలోని సీతానాగారం భూ సమస్యల పరిష్కారం నిమిత్తం అవసరమైతే ముఖ్యమంత్రి గారితో స్వయంగా మాట్లాడతానని ఈ నూతన చట్టం ద్వారా వారికి పక్కాగా న్యాయం జరుగుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులు మహిళలకు యువతకు అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు. ధరణి సమయంలో రెవెన్యూ అధికారులు సామాన్య ప్రజలకు రైతులకు న్యాయం చేయలేక పోయారని ప్రస్తుతం ప్రవేశపెట్టిన ఈ చట్టం ద్వారా అప్పీళ్లు, దరఖాస్తుల స్థితిగతులు వేగంగా సేవలు అందుతాయన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి గత ధరణి, ప్రస్తుత భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025 ల వ్యత్యాసం, సేవలపై క్లుప్తంగా రైతులకు వివరించారు. రైతు ఆకుల రమేష్ అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సమాధానం చెప్పి భూభారతి చట్టం ద్వారా సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడిఏ శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ వీరస్వామి, సంబంధిత అధికారులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ రికార్డుల్లో

# తప్పులను సవరించుకునే అవకాశం

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 22**
హనుమకొండ రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ రికార్డుల్లోని తప్పులను సవరించుకునే అవకాశం లభించిందని, ఈ చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో ప్రజా పాలన - ప్రగతి బాట భూభారతి చట్టం రైతుల చుట్టం పై మండలంలోని రైతులకు, ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అమల్లోకి తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ సదస్సులో పాల్గొన్న రైతులు ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రైతులు భూ సమస్యల సంబంధించిన పలు అంశాలను అధికారుల దృష్టికి తీసుకురాగా భూభారతి చట్టం ద్వారా వివిధ అంశాలను పరిష్కరించుకోవచ్చునని ఆర్డీవో వివరించారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించిన కరపత్రాలను రైతులు ప్రజలకు అందజేశారు. ఈ అవగాహన సదస్సులో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భూభారతి చట్టం భూ హక్కుల రికార్డులకు సంబంధించిన చట్టం అని పేర్కొన్నారు. గతంలో ఆర్ఓ ఆర్, కాస్రా పహానీ, వన్ బి, ధరణి ఉండేవని, ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇవన్నీ కూడా రైతుల వ్యవసాయ భూములకు సంబంధించిన చట్టాలు అని పేర్కొన్నారు. భూ భారతి చట్టం ద్వారా వ్యవసాయ, వ్యవసాయేతర, ఆబాది భూములు కూడా రికార్డ్స్ తీసుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. పాసుబుక్కులలో పేరు, భూ విస్తీర్ణం, సర్వే నెంబర్, ఇలా ఏవైనా తప్పులు దొర్లితే ధరణిలో సవరించుకునే వీలులేదని, కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం ద్వారా రికార్డుల్లో చోటు చేసుకున్న తప్పులను సవరించుకునే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించుకునే అవకాశం భూభారతి చట్టం ద్వారా లభిస్తుందన్నారు. కొత్త వాటి విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 30రోజుల్లో తహసిల్దార్ లు పరిష్కరించాలని ఈ చట్టం తెలియజేస్తుందని అన్నారు. భూభారతి చట్టంలో పట్టాదారు పాస్ పుస్తకాలలో సర్వే నంబర్, విస్తీర్ణంతో పాటు నాలుగు వైపులా ఉన్న రైతులు, సర్వే నంబర్ల వివరాలు, మ్యాపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏవైనా తగాదాలు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించుకునే అవకాశం ధరణిలో లేదని, కానీ భూభారతి చట్టంలో అప్పీలు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్, ఆర్డిఓ, కలెక్టర్లకు అప్పిలు చేసుకోవచ్చుని ఆ పైన సీసీఎల్ఏ కు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఈ చట్టం కల్పించిందన్నారు. రైతుల సౌలభ్యం కోసం రెవెన్యూ వ్యవస్థను ప్రభుత్వం పటిష్టం చేస్తుందని, ఇందులో భాగంగానే గ్రామ పాలనాధికారులను నియమించబోతుందన్నారు. అదేవిధంగా తహసిల్దార్, ఆర్డిఓ, కలెక్టర్లకు విశేషాధికారాలను ప్రభుత్వం కట్టబెడుతుందన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా జరగాలన్నారు. ఆన్లైన్ సిస్టం ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఒక్కసారి దరఖాస్తు చేసుకుంటే ఆన్లైన్లో చూడటం ద్వారా ఆ సమస్య పరిష్కారానికి ఎక్కడికి వచ్చిందో తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆన్లైన్. సిస్టం ఉంటే అవకతవకలు, అవినీతికి ఆస్కారం ఉండదని, పారదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. రెవెన్యూ శాఖలోని అధికారాలు, విధులు, బాధ్యతలు, మార్గదర్శకాల గురించి తెలియజేసేందుకు ఓరియంటేషన్ నిర్వహిస్తే బాగుంటుందన్నారు. రెవెన్యూ సంబంధించిన అన్ని అంశాలపై అధికారులకు అవగాహన ఉండాలన్నారు. భారతి చట్టం అనేది మెరుగైన చట్టం అని, గత చట్టాలతో పోల్చుకుంటే రైతుకు ఉపయోగపడే చట్టం అని పేర్కొన్నారు. భూభారతి చట్టం రైతుల చుట్టమని తెలియజేయడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. భూభారతి చట్టంలోని అంశాలను, మార్గదర్శకాలను రైతులు ప్రజలు తెలుసుకోవాలని కోరారు. అప్పీల్ కు వెళ్ళినప్పుడు భూభారతి చట్టం లో రైతులకు న్యాయ సహాయం కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. తహసీల్దార్ లకు మెజిస్ట్రేట్ అధికారాలు ఇప్పటికే ఉన్నాయని, నూతన చట్టం ద్వారా సివిల్ కోర్టు అధికారాలు కూడా వచ్చాయన్నా రు. భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని కాబట్టి సద్వినియోగం చేసుకోవాలన్నారు.తన నియోజకవర్గంలోని అతిపెద్ద రెవెన్యూ గ్రామాలలో వేలేరు ఒకటని పేర్కొన్నారు. వేలేరు రెవెన్యూ గ్రామం పరిధిలో ఎక్కువ గ్రామాలు ఉన్న దృష్ట్యా కలెక్టర్,అదనపు కలెక్టర్, ఆర్డీవో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం భూభారతి ద్వారా మ్యుటేషన్, విరాసత్, భూములు అమ్మడం కొనుగోలు చేయడం లాంటివి చేసేందుకు సర్వే స్కెచ్ అనేది తప్పనిసరి అని, దీనిపై ప్రభుత్వం స్పష్టత వస్తుందన్నారు. సర్వే స్కెచ్ తప్పనిసరి చేయడం ద్వారా చాలా వరకు భూ సమస్యలు తగ్గుతాయన్నారు. నూతన చట్టం ద్వారా వివిధ రకాలైన భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఇతర అధికారులతో పాటు మండలంలోని రైతులు ప్రజలు పాల్గొన్నారు.

### రజోత్సవ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయండి

**మాజీ హోం మంత్రి మహమూద్ అలీ**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 22**
ఎల్కతుర్తి లో బి ఆర్ ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని,25 సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంలో సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో భాగంగా రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని మాజీ హోం మంత్రి మహమ్మద్ అలీ అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు నయీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ హోం మంత్రి మహముద్ అలీ మాట్లాడుతూ 2001లో పార్టీని స్థాపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినటువంటి పార్టీగా బి ఆర్ ఎస్ చరిత్రలో నిలిచిపోతుందని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కీలక భూమిక పోషించినటువంటి కెసిఆర్ ప్రజలు జీవితాంతం గుర్తుంచుకుంటారని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నిదానంతో దీక్ష భూని తెలంగాణ సాధించారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో తీసుకెళ్లినటువంటి ఘనత కేసిఆర్కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చలో వరంగల్ ఉర్దూ పోస్టర్ను ఆవిష్కరించారు. మైనారిటీ నాయకులంతా గజమాలతో మహముద్ ఆలీని సత్కరించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మసూద్, ఇస్మాయిల్, జుబేర్ ,ఖలీల్,తస్లీమ్ కానమ్, ఇక్బాల్, రెహనా, తౌవ్ సిఫ్, గౌస్, సర్దార్ అలీ,అబ్దుల్లా ఖాన్,జహంగీర్, సమద్,సద్దాం,సందానితో పాటు తదితరులు పాల్గొన్నారు.

### వేసవి వడగాలులు నియంత్రణకు చర్యలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 22**
వేసవి వడగాలుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో వేసవి వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణితో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వడగాలులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. జూలై వరకు ఆశా కార్యకర్తల నుంచి జిల్లాస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ అవసరమైన మేరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వడగాలుల వల్ల వచ్చే ప్రమాదాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. సమ్మర్కు సంబంధించి జిల్లా, మండలస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో తాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. స్వచ్ఛంధ సంస్థల సహకారంతో ముఖ్యమైన పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చల్లని తాగునీరు, చాలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సాంస్కృతిక సారధి కళాకారులతో వడగాల్పులపై ప్రచారం చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రా ల్లో టీచర్ల ద్వారా గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. ఉపాధిహామీ పనులకు సంబంధించి సమయాలను మార్చుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు,ఆర్టీసీ బస్ స్టాండ్ లలో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని, పశువులు సంచరించే ముఖ్య కూడలలో నీటి కుండీలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామి రెడ్డి, డిఎంహెచ్ఓ సాంబశివరావు, పిడి హౌసింగ్ గణపతి, డిసిఓ నీరజ, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణిలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### భూభారతి చట్టం పై

# అవగాహన సదస్సు

**చర్ల, ఏప్రిల్ 22**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం గురించి చర్ల మండల తాసిల్దార్ మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేసారు .ఈ కార్యక్రమం చర్ల మండలంలోని రాహుల్ విజ్ఞాన్ పాఠశాలలోని కళాభవన్ లో బుధవారం ఉదయం 10:00 గంటలకు గౌరవ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు.ఈ అవగాహన సదస్సులో భూభారతి చట్టం -2025 యొక్క ముఖ్య ఉద్దేశం ఆ చట్టం యొక్క విధివిధానాలను వివరించడం జరుగుతుంది. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు , జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం హాజరవుతున్నారు. కావున చర్ల మండలంలోని ప్రజలు రైతులు, అధికారులు మీడియా ప్రతినిధులు ఈ అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై ఇట్టి అవగాహన సదస్సును విజయవంతం చేయగలరని కోరారు.

# మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలతో పరుగులు పెడుతుంది

**- లెనిన్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపనకై పోరాడుదాం - సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ 56వ ఆవిర్భావ దినోత్సవ సభ!**

**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 22:**
మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలతో పరుగులు పెడుతోంది అని సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకన్న అన్నారు మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ జయంతి, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం బట్టు అంజయ్య భవనంలో ఘనంగా కామ్రేడ్ లెనిన్ జయంతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వెంకన్న మాట్లాడుతూ,దేశంలో నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. శ్రమకు తగిన ఫలితం రావాలని అన్నారు, ప్రజల మౌలిక సమస్యల పరిష్కరించబడాలని అన్నారు, మార్క్సిస్టు మహోపాధ్యాయులు లెనిన్ జన్మదినం పార్టీ పుట్టినరోజుగా నిర్వహించుకుంటున్నామని, ఆయన వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక వర్గం అడుగడుగునా దోపిడీకి అవమానలకు గురవుతుందని,అ .




నరేంద్ర మోడీ సబ్కా వికాస్ నినాదం ఒక మాటల గారడి అని అన్నారు . భారతదేశం ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో ఆకలిలో 107వ, పర్యావరణంలో 108వ, పత్రిక స్వేచ్ఛలో 150వ స్థానంలో ఉన్నదని యుఎన్ డి పి వెల్లడించిందని ఆయన తెలిపారు. సమస్త సంపద సృష్టించే రైతు, కార్మికుల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే సంపద ఉందని ఆక్స్ఫాం నివేదిక వెల్లడించిందని ఆయన తెలిపారు. మోడీ సర్కార్ లౌకిక విలువలని విస్మరించి, ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి ఫాసిస్టు విధానాలతో పరుగులు తీస్తున్నారని ఆయన అన్నారు. కనుక కార్మికులు, రైతులు ఐక్యంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, సమసమాజ స్థాపనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హలవత్ లింగ్యా గుజ్జు దేవేందర్ జిల్లా నాయకులు ఎస్కే బాబు పర్వత కోటేష్ పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామ పాపయ్య బట్టు చైతన్య పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు పట్టణ కార్యదర్శి తెలబోయిన లక్ష్మయ్య పార్టీ నాయకులు ఎస్డి నిజాముద్దీన్ గుజ్జు కృష్ణవేణి తెలబోయిన కృష్ణ కుక్కమూడి యాకయ్య మామిడి వెంకన్న నూకల మురళి ఏకాంబరం కల్పన మునిత గువ్వ శ్రీను కందుకూరి శ్రీను కట్ల నాగరాజు జంపాల ఉపేందర్ కొమ్ము సోమయ్య జంపాల శ్రీను గువ్వా శ్రీను పాల్గొన్నారు

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి**

**భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి**

**ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు**

**ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి**

**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 22:**
పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి,లతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ






పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి౦3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, ఈఈ హౌసింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించిన "కొండా మురళి"

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 22**
ఈరోజు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి హనుమకొండ రామ్ నగర్ లో తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజలు రాంనగర్ లోని తమ నివాసానికి చేరుకుని తమ సమస్యలను విన్నవించారు. వారి సాధకబాధకాలను సహృదయంతో విని సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ, ఏ సమస్యలున్నా ఎలాంటి పైరవీలు చేయకుండా ఆఫీస్ కి వచ్చి తనను సంప్రదించవచ్చునని ప్రజలకు స్పష్టం చేశారు.బడుగు, బలహీన వర్గాలజీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చేస్తాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రేవంత్ రెడ్డి మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వారికి భరోసానిచ్చారు.



## దివ్యాంగునికి నిత్యావసర సరుకుల పంపిణీ

**యువ కవి రచయిత చిర్ర సతీష్**




**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 22**
అబ్దుల్ కలామ్ అకాడమీ డైరెక్టర్ యువ కవి రచయిత పున్నమి వెన్నెల ఫేం,డి హబ్ ప్రాజెక్ట్ మేనేజర్ బిఆర్ఎస్ రాష్ట్ర యువజన సీనియర్ నాయకులు దంతాలపల్లి మండలం రామాంజ పురం గ్రామానికి చెందిన చిర్ర సతీష్ నిరుపేద కుటుంబానికి చెందిన దివ్యాంగుడు ( చెవిటిమూగ) కొక్కు మల్లయ్య కి 3000 రూపాయల విలువ నిత్యావసర సరుకులు పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేసే చేతులే గొప్పవి మానవ సేవయే మాధవ సేవ దయగల హృదయమే దైవ మందిరం. ఇచ్చుకొనుము సేవ పుచ్చుకొనుము ప్రేమ – భగవాన్ శ్రీ సత్యసాయి బాబా. నేను ఏదో గొప్ప పని చేశానని అసలు గర్వించను ఆపదలో ఉన్న కొందరికి అయినా సాయపడే శక్తిని ప్రసాదించిన ఆ దేవుడికి కృతజ్ఞతలు తెలుపుకుంటాను– అన్నాడు.

## చిరు వ్యాపారుల దగ్గర కూరగాయలు కొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 22**
పాలకుర్తి నుండి జనగామ వెళ్లే మార్గంలో కోలుకొండ వద్ద ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సాధారణ మహిళగా కూరగాయలు కొనుగోలు చేశారు. మార్గమధ్యంలో కూరగాయలు అమ్ముతున్న మహిళను చూసి కారును ఆపి, మాట్లాడుతూ కూరగాయలు కొనుగోలు చేశారు. "మంచిగా ఉన్నాయి, నేను ఎరిస్తా.... బిడ్డా.. అంటూ.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి కూరగాయలు అమ్మారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, తన కుటుంబ బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వహిస్తున్న ఆమె నడవడిని చూసిన వారు ఆశ్చర్యపోయారు. ఈ దృశ్యాలు అక్కడి ప్రయాణికులను ఆకట్టుకున్నాయి.

## వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా తొర్రూరు మండల కమిటీ పోస్టర్ ఆవిష్కరణ



**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 22**
తొర్రూరు మండలంలో 25 శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు చేపట్టబోయే శాంతియుత ర్యాలీని జయప్రదం చేయడానికి తొర్రూరు పరిరక్షణ మజీద్ కమిటీ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వక్ఫ్బోర్డు చట్టం రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లౌకిక స్ఫూర్తికి రక్షణ లేకుండా ముస్లిం సమాజానికి నష్టపరిచే అంశాలను చేర్చినది కావున తోరూర్ , పెద్దవంగర , నెల్లికుదురు , రాయపర్తి, కొడకండ్ల మండలం లోని ప్రజలు భారీ ఎత్తున పాల్గొని నూతన వక్ఫ్బోర్డు చట్టానికి వ్యతిరేకంగా ముస్లింలు సత్తా చాటాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం తొర్రూరు లో 25 -04- 2025 మధ్యాహ్నం రెండు గంటలకు భారీ ఎత్తున భారీ శాంతియుత ర్యాలీ ఏర్పాటు చేయుటకు తోరూర్ మండల కమిటీ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ చట్టానికి వ్యతిరేకంగా ప్రతి గ్రామం నుండి ముస్లిం ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని సూచించారు ఇట్టి కార్యక్రమంలో మజీద్ కమిటీ మెంబర్లు ముస్లిం సోదరులు వారి హోదాల ముస్లిం నాయకులు పాల్గొనడం జరిగింది.

## మహిళా సాధికారత కమిటీలో వరంగల్ ఎంపీ

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 22**
లోక్ సభ, రాజ్యసభ సభ్యులతో కలిసి ఏర్పాటుచేసిన మహిళా సాధికారత కమిటీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యని సభ్యుర్యాలుగా నియమించారు. ఈ మేరకు లోక్ సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ ఒక బులెటిన్ విడుదల చేశారు. కమిటీ చైర్ పర్సన్ గా దగ్గుబాటి పురందేశ్వరి నియమితులయ్యారు. లోక్ సభ నుండి లవ్లీ ఆనంద్ మరో 17 మంది సభ్యులు ఉన్నారు. రాజ్యసభ నుండి సంగీతా బల్వంత్ సహా 9 మంది సభ్యులు ఉన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**మంత్రి కొండా సురేఖ**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 22**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు. మంగళవారం ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో ఎర్త్ డే స్టూడెంట్, యూత్ ఇన్ యాక్షన్ పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి సమస్త జీవరాశులకూ ఆధారమని పేర్కొన్నారు. పుడమి తల్లి మానవాళి జీవనానికి అవసరమైన గాలి, నీరు, ఆహారం, ఉపాధి కల్పిస్తోందన్నారు. వాతావరణ మార్పులు వంటి ఇతరత్రా చర్యలతో ప్రకృతి వనరులు విధ్వంసానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధనాలు, గ్రీన్‌హౌస్ వాయువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని సూచించారు. అలాగే, సౌర-పవన విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధనాలను పెంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో భూమిని కాపాడుకునేందుకు సోలార్ ఎనర్జీ చాలా అవసరమని, సోలార్ ఎనర్జీని ప్రోత్సాహించేందుకు దేవాదాయ శాఖకు చెందిన భూముల వినియోగంపై చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి సురేఖ తెలిపారు. ప్రతి ఒక్కరూ సోలార్ ఎనర్జీని వినియోగించుకునే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాని ఆమె పిలుపునిచ్చారు.


## ఆదిమతెగ కొండరెడ్డి ముర్ల ఎర్రయ్య రెడ్డి విగ్రహానికి 5,116 ఆర్థిక సహాయం

**ముర్ల ఎర్రయ్య రెడ్డి జాతి హక్కుల కోసం**

**పోరాడిన నికార్సయిన ఆదివాసీ పక్షపాతి**

**ఆది వాసి 9తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ**

**తొలి సమయం హైదరాబాద్ ఏప్రిల్ 22:**




ఆదిమ తెగ కొండ రెడ్డి జాతికి చెందిన ఎర్రయ్య రెడ్డి విగ్రహానికి ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ 5,116 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా చుంచు రామకృష్ణ మురళి ఎర్రయ్య రెడ్డి గురించి అనేక చారిత్రక అంశాలు గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1978 నుండి 1985 వరకు రెండుసార్లు సిపిఎం తరఫున భద్రాచలం ఎమ్మెల్యేగా గెలుపొందా రని అన్నారు ఆదివాసి తెగల హక్కుల కోసం పోరాడిన అమరజీవి అన్నారు, నిస్వార్థ నాయకులు అని కొనియాడారు భద్రాచలంలో ఏప్రిల్ 26న ఆయన విగ్రహం ఏర్పాటు కోసం, ఆదివాసి బిడ్డగా, బాధ్యతగా,ఆయన ఆశయాలు కొనసాగించడం లో భాగంగా 5,116 రూపాయలు అందజేస్తున్నాను అన్నారు,జాతిలో పుట్టి జాతికోసం పోరాడాలి అన్నారు, కాని ప్రస్తుతం ముర్ల ఎర్రయ్య రెడ్డి ఆలోచనకు విరుద్ధంగా నడుచుకుంటున్న కొంత మంది ముర్ల ఎర్రయ్య స్ఫూర్తి ని గుర్తుకు చేసుకోవాలి అన్నారు.

## గురుదేవ్ విద్యాలంలో స్కౌట్స్, గైడ్స్ సర్టిఫికెట్ ప్రధానోత్సవం

**చర్ల, ఏప్రిల్ 22**

చర్ల మండలంలో మంగళవారం గురుదేవ్ విద్యాలయం లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ ప్రదానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ స్కౌట్ కమిషనర్ యు.ఆనంద్ కుమార్ , స్కౌట్స్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్ , డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ శ్రీమతి ఎం.భరతమాత , స్కౌట్స్ ట్రైనింగ్ కమిషనర్ పి.వెంకట రమణ , ఆర్గనైజింగ్ కమిషనర్ జి. చలపతి విచ్చేశారు .అలాగే ముఖ్య అతిథులుగా గౌరవనీయులు పెద్దలు మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పరిటాల వెంకటరమణ , చర్ల సి.ఐ ఎ.రాజు వర్మ , ఎస్సై ఆర్. నర్సిరెడ్డి , ఎస్సై పి.కేశవ రావు , పెద్దలు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. వీరందరికీ కలర్ పార్టీ సాదర స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమం లో సి ఐ రాజువర్మ , ఎం. ఇ .ఓ వెంకటరమణ ముందుగా స్కౌట్స్ పతాకావిష్కరణ చేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పతాక గీతం, ఆపై ప్రార్థనా గీతం ఆలపించారు. కబ్స్, బుల్ బుల్స్ అండ్ స్కౌట్స్ బర్డ్స్ చే వందన స్వీకారం ఇవ్వబడింది. తరువాత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిష్కర్తలైన బెడెన్ పావెల్, లేడీ బెడెన్ పావెల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్ల మండల ఎం.ఇ.ఓ పరిటాల వెంకటరమణ మాట్లాడుతూ గురుదేవ్ స్కూల్లో పిల్లల మానసిక, శారీరక వికాసానికి దోహదపడే ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో విద్యార్థులను భాగస్వాములను చేయడం సంతోషదాయకం అని తెలుపుతూ ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి. ప్రసాద్ ని అభినందించారు. అనంతరం ఎం. ఇ.ఓ పి. వెంకట రమణ ,సి ఐ రాజువర్మ , ఎస్ ఐ నర్సి రెడ్డి , డిస్ట్రిక్ట్ స్కౌట్స్ అండ్ గైడ్స్ టీం వారు విద్యార్థులకు సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ గురుదేవ్ విద్యాలయంలో ఇంత మంది విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో పాల్గొనడం సంతోషదాయకమని ప్రశంసించారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**






**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 22**

ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటిపేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. చందుర్తి మండలం నుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు.

మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు.

మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మేము నిర్వహిస్తున్న భూభారతి అవగాహన సదస్సులలో భూమిని రి సర్వే చేయాలని ఎక్కువ మంది రైతుల అడుగుతున్నారని, పట్టణ ప్రాంతాల్లోని సాదా బై నామాలను కూడా రెగ్యులరైజ్ చేయాలని ఇప్పటివరకు భూభారతి అవగాహన సదస్సులు ఏడు నిర్వహించామని మిగతావి కూడా త్వరలో పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కొరకు మండల స్థాయిలో అధికారులను నియమించామని వారు ఇందిరమ్మ కమిటీల నుంచి జాబితాలను తీసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాక డే , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆమరణ నిరహార దీక్ష విరమణ

**కుల గణన సాధించే వరకు పోరాడుతాము**




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22**

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని, తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ గత 22 రోజులుగా ఢిల్లీలో బీసీ ఆజాది ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్ ఆరోగ్యం క్షీణించింది. మంగళవారం నాడు తెలంగాణ భవన్ వద్ద బీసీ అజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అధ్యక్షతన దీక్ష విరామ సదస్సు జరిగింది. దీక్షపరుడు బత్తుల సిద్దేశ్వర్ కు ఆమ్ ఆద్మీ పార్టీ పార్లమెంటరీ నేత సంజయ్ సింగ్, ఏఐసిసి ఓబీసీ సెల్ చైర్మన్ అనిల్ జైహింద్, బీపీ మండల్ మనవడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, ఎమ్మెల్సి తీన్మార్ మల్లన్న, సుప్రీంకోర్టు న్యాయవాదులు డాక్టర్ కే.ఎస్ చౌహాన్, ఎక్కా, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం జాతీయ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ లు నిమ్మరసం తాగించి దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా సంజయ్ సింగ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని గత 2018 నుంచి పోరాటం చేస్తున్నామని, 2018లో పార్లమెంట్ లో రాజ్ నాథ్ సింగ్ 2021 జనాభా గణనలో కుల గణన చేస్తామని హామీ ఇచ్చారని కానీ నేటికీ జన గణననే చేయలేదని ప్రభుత్వం వెంటనే జన గణన ప్రక్రియ చేపట్టాలని జన గణనలో కుల గణన చేయాలని డిమాండ్ చేశారు. ఏఐసిసి ఓబిసి సెల్ చైర్మన్ అనిల్ జైహింద్ యాదవ్ మాట్లాడుతూ కుల గణనకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలుపుతుందని ప్రభుత్వం కుల గణన విషయంలో వారి వైఖరిని స్పష్టం చేయాలని కోరారు, కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, మహిళా బిల్ లో బీసీ కోటాను ప్రకటించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వానికి బిసిలపై చిత్త శుద్ధి ఉంటే బీసీలకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. బీపీ మండల్ మనువడు ప్రొఫెసర్ సూరజ్ మండల్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీసీల పోరాటాన్ని బలోపేతం చేస్తామని, మెమెంతో మాకంత వాటా కోసం దేశ వ్యాప్తంగా బీసీ ఆజాది పోరాటం చేస్తామని అన్నారు, ఈ పోరాటంతో బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రంలో బీసీల వాటాను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కుల గణన జరిగే వరకు పోరాటం చేస్తామని, మే 5 నుంచి త్వరలో తెలంగాణలో బీసీల పల్లె బాట కార్యక్రమాన్ని చేపడుతామని, తెలంగాణలోని బిజెపి ఎంపీల ఇలాకాలో రిలే దీక్షలు చేపడుతామని ప్రకటించారు, త్వరలో దేశ వ్యాప్తంగా బీసీ ఆజాది యాత్ర చేపడుతామని రానున్న పార్లమెంటు సమయంలో మళ్ళీ పోరాడుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ ఇంటెలెక్టువల్ ఫోరం కన్వీనర్ అల్ల రామకృష్ణ, నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, కొంగర నరహరి, బత్తుల రాంనర్సయ్య, చింతంకింది వెంకటస్వామి, విశ్వపతి, ఊరకొండ శివ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101